ప్రజాశక్తి
శనివారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు 8

భారీ వృక్షాలతో నయాదందా...

వాల్టా నిబంధనలకు విరుద్ధంగా చెట్ల తరలింపు
పది రెట్ల లాభానికి పొరుగు రాష్ట్రాల్లో విక్రయాలు
కడియం నర్సరీల్లోనూ అమ్మకానికి భారీ వృక్షాలు
పర్యాటక శాఖ మంత్రి ఇలాఖాలో పచ్చదనం ఆవిరి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో భారీ వృక్షాలతో నయాదందా మొదలైంది. రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇలాఖాలో పచ్చదనం ఆవిరౌతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారు. 50 ఏళ్ల పైబడిన మర్రి, రావి వృక్షాలను కొన్ని గ్రూపులు యథేచ్ఛగా తరలించుకుపోతున్నాయి. ఈ ప్రాంతంలో ఏళ్ల నాటి చెట్లు వ్యాపార వస్తువులుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో జాతీయ, ప్రాంతీయ రహదారుల చెంత, మైదానాల్లో గ్రామ కూడళ్లు, నిర్మానుష్య ప్రాంతాల్లోని వృక్షాలను వేళ్లతో సహా పెకిలించి కొన్ని వ్యాపార సంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నాయి.

తొలుత ఈ ముఠా గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తుంది. ఎక్కడెక్కడ ఏళ్ల నాటి వృక్షాలు ఉన్నాయో గుర్తిస్తుంది. ఈ వివరాలను వ్యాపారులకు అందిస్తుంది. ఈ పని చేసినందుకు వ్యాపారులు ఈ ముఠాకు కొంత మొత్తం చెల్లిస్తున్నారు. అనంతరం యజమానులు, లేదా సంబంధిత వ్యక్తులతో వ్యాపారులు మంతనాలు జరిపి కొంత డబ్బు చెల్లించి ఆ వృక్షాలను కొనుగోలు

ఓ నర్సరీలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సేకరించిన భారీ వృక్షాలు

చేస్తున్నారు. ఆపై కొమ్మలు నరికి కాండాలకు రసాయనాలు పూసి చిగురింపజేస్తున్నారు. ఆ తర్వాత పొరుగు రాష్ట్రాల్లో వీటిని విక్రయిస్తారు. ఈ మొత్తం ప్రక్రియ నర్సరీల్లో కొంత మంది ప్రముఖుల కనుసన్నల్లోనే జరుగుతుంది. ఇటీవల గొల్లపోలు మండలం చెందుర్తి నుంచి ఓ మర్రి చెట్టును తూర్పు గోదావరి జిల్లాలోని ఓ గ్రామానికి తరలిస్తున్నట్లు అధికారులకు సమాచారం రావడంతో తనిఖీ చేశారు. రాజానగరం వద్ద దాన్ని పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆ

2లో..

కార్టూ'నిజం'



బాణసంచా పేలుడుపై అన్ని కోణాల్లో దర్యాప్తు

ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన విచారణ కమిటీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాయవరంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో ఈనెల 8న జరిగిన ప్రమాద ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ ప్రాంతాన్ని ద్విసభ్య కమిటీ సభ్యులు ఎస్.సురేష్‌కుమార్, ఈగల్ ఐజి ఆర్‌కె.రవికృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఘటన జరగడానికి గల కారణాలపై స్థానిక రెవెన్యూ, పోలీస్, ఫైర్, కార్మిక శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ బాణాసంచా పేలుడు ఘటనపై స్థానిక అధికారులను విచారించామన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు నిర్వహించిన ప్రాథమిక విచారణ నివేదికలను పరిశీలించామని తెలిపారు. స్థానిక అధికారులు తయారీ కేంద్రానికి భద్రతా ప్రమాణాలను నిబంధనల ప్రకారం ఉన్నాయని సంయుక్త తనిఖీలు నిర్వహించి అన్ని కోణాల్లో ధ్రువీకరిస్తూ లైసెన్సు అనుమతులు జారీ చేసి నో అబ్జెక్షన్ ధ్రువపత్రాన్ని ఇచ్చారన్నారు. బాణసంచా

పేలుడు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న విచారణ కమిటీ సభ్యులు

తయారీలో కచ్చితంగా నిబంధనలు పాటించారా లేదా అన్న అంశంలో అనుమానాలు ఉన్నాయని ఆయన తెలిపారు. పేలుడుకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదిక రావాల్సి ఉందన్నారు. ఈ నివేదిక వస్తే మరిన్ని విషయాలు తెలుస్తాయన్నారు. పేలుడు ఘటనలో మృత్యువాత పడిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందన్నారు. విచారణ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌మీనా, ఆర్‌డిఒ డి.అఖిల, జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన అధికారి పార్ధసారథి, తహశీల్దార్ ఎస్‌బి.భాస్కర్, సహాయ కార్మిక కమిషనర్ టి.నాగలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పైప్ లైన్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

వాటర్ గ్రిడ్‌తో సురక్షితమైన తాగునీరు

ప్రజాశక్తి- పి.గన్నవరం

వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుతో ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. నాగుల్లంక లో సర్పంచ్ సర్పంచ్ యెల్లమెల్లి కృష్ణవేణి చిట్టిబాబు ఆధ్వర్యంలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌లో భాగంగా ట్రంక్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శుక్రవారం ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, వాడ్రేవు పల్లి సర్పంచ్ ప్రతిపాటి ఉమామహేశ్వరి వెంకటేశ్వరరావు, నాగులంక సొసైటీ అధ్యక్షులు పాలూరి ఫణీంద్ర కుమార్, టిడిపి నియోజకవర్గ కో-కన్వీనర్ డివివి.సత్యనారాయణ, తుండూరి బుజ్జి, ఎంపిడిఒ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు విలీనంపై జెఎసి వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లాల పునర్విభజనలో భాగంగా మార్పులు, చేర్పులు చేసేందుకు ప్రభుత్వం నలుగురు మంత్రులతో ఉపసంఘం వేసి వినతి పత్రాలు స్వీకరించడం జరుగుతున్న విషయం విధితమే. అందులో భాగంగా ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని అఖిల పక్ష సభ్యులు శుక్రవారం రావులపాలెం నందు ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ నందు కొత్తపేట ఎంఎల్ఎబండారు సత్యానంద రావుకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జెఎసి సభ్యులు మధుసూదనరెడ్డి, కొప్పనాతి శ్రీనివాసరావు, కొండె రామకృష్ణ, సత్తిబాబు, చంద్రశేఖర్, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

జిరాక్స్ మిషన్ బహూకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లంక హైస్కూల్‌కు 1995-96 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం రూ.22 వేలు విలువైన ప్రింటర్, జిరాక్స్‌మిషన్ అందించారు టీచర్ కె.సుబ్బలక్ష్మి ప్రోత్సాహంతో స్కూలుకు అందజేశారు. విద్యార్థులకు ఉపయోగపడేలా సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు పూర్వ విద్యార్థులను స్థానికులు, ఉపాధ్యాయులు అభినందించారు

కపిలేశ్వరపురం ఎంపిపిగా శ్రీనివాస్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఎంపిపిగా సాకా శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపిపిగా పనిచేసిన మేడిశెట్టి సత్య వేణి ఎంపిపి పదవికి రాజీనామా చేసి టీకి ఎంపిటిసి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. జడ్పి సిఇఒ ఆదేశాల మేరకు ఎంపిపిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు ఎంపిపిని సత్కరించారు. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి, ఉప్పలగుప్తం

ఎస్.కొత్తపల్లిలో శుక్రవారం వైసిపి మండల అధ్యక్షుడు బధి బాబ్జి అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, మాజీ ఎంపి చింతా అనురాధ, నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కర్రి పాపారాయుడు, జడ్పిటిసి గెడ్డం సంపద రావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ లు యర్రంశెట్టి రామచంద్రరావు, జొన్నాడ శ్రీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక మండల పరిషత్ కార్యా లయ భవనంలో శుక్రవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం పురస్కరించుకుని బాలికల హక్కులు తదితర అంశాలపై అవగాహన ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎంఇఒ శ్రీనివాసరాజు, జడ్పిటిసి కుడుపూడి శ్రీనివాసరావు, ఎఒ మంగ తాయారు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఆక్రమణలను తొలగించాలి

సిపిఎం నాయకులు నినాదాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఆర్‌టిసి బస్టాండ్‌లో ఆక్రమణలను తక్షణమే తొలగించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని బస్టాండ్ ప్రాంతాన్ని శుక్రవారం సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ పరిశీలనలో బస్టాండ్‌లోనే ప్రయివేటు వ్యక్తులు కార్ పార్కింగ్ చేయడంతో పాటు, ఫంక్షన్ హాలు డెకరేషన్ షామియానా సామగ్రి అందులో స్టోర్ చేయడం, బస్టాండ్ బిల్డింగ్‌పై వాటర్ ట్యాంక్ లు, ఎసి సామగ్రితో ఆక్రమించడం గుర్తించారు. అలాగే కళ్యాణ మండపానికి సంబంధించిన జనరేటర్‌ను బస్టాండ్‌లోనే బహిరంగంగా కట్టి ఉంచడం, బస్టాండ్ మరుగుదొడ్డిని కూల్చి వేసి, హై పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దర్జాగా నిర్మించడం కమిటీ గుర్తించింది. అలాగే ఫంక్షన్ జరిగిన సమయంలో వాడిన చెత్తను తీసుకువచ్చి బస్టాండ్ ప్రాంతంలో వేయడంతో డంపింగ్ యార్డును తలపించడాన్ని కమిటీ గుర్తించింది. చుట్టుపక్కల పిచ్చిమొక్కలు పెరిగిపోయి బిల్డింగ్ శిథిలావస్థకు చేరడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. లీజ్ దారుడు బస్టాండ్ లోపలికి ప్రవేశించే దారిని లీజు దారుడు ఆక్రమించి గేట్లు ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఆర్‌టిసి బస్టాండ్లు అందుబాటులో ఉన్న అధికారుల నిర్లక్ష్యంతో కేవలం ఇక్కడ మాత్రమే ఆక్రమణలకు గురైన పరిస్థితులు ఉన్న ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని చర్యలు తీసుకోపోవడంలో మర్మమేమిటి ప్రశ్నించారు. వారం రోజుల్లో ఆర్‌టిసి అధికారులు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో సిపిఎంప్రజా ఉద్యమాన్ని చేపట్టి ఆక్రమణలను తొలగించే వరకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. పరిశీలన బృందంలో జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గా ప్రసాద్, మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్ష కు సిపిఎం నాయకులు సంఘీభావం

బస్టాండ్‌ను పునరుద్ధరించి, బస్ లను నడపాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవి కుమార్ రిలే దీక్షకు జిల్లా సిపిఎం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని రవి కుమార్ చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం ఏడో రోజుకు చేరుకుంది.రవి కుమార్ కు సంఘీభావంగా జి.దుర్గా ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్యలతో పాటు పలువురు బిఎస్‌పి నాయకులు దీక్షలో పాల్గొన్నారు.

రిలే దీక్షలో పాల్గొన్న సిపిఎం నాయకులు

బెల్టు షాపులు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో, రూరల్ కొన్ని గ్రామాల్లో ఉన్న మద్యం బెల్ట్ షాపులు తొలగించాలని కోరుతూ దళిత ప్రజా సంఘాలు, ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం నిడదవోలు ఎక్సైజ్ సిఐ ఆర్.జయరాంసతీష్‌బాబుకు వినతి పత్రాన్ని అందించాయి. రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో సుబ్బరాజు పేట, సింగవరం, తీరుగూడెం ప్రాంతాల్లో దళితులు, పేదలు నివసించే ప్రాంతాల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారన్నారు. దీని వల్ల మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుబాటులో ఉండటం యువత మద్యానికి బానిసవుతుందన్నారు. తక్షణమే వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు దిద్దే దయామణి, బైపె రాజేశ్వరరావు, కొడమంచిలి జార్జి, గెడ్డం రవీంద్రబాబు. ఎంఆర్‌పిఎస్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

నల్లూరులో పొలంబడి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

నల్లూరులో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి బి.రవి రైతులకు పలు అంశాపై అవగాహనకల్పించారు. వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

జీవన ఎరువులు శ్రేయస్కరం

కొవ్వూరు : జీవన ఎరువుల వాడకం పంటలకు శ్రేయస్కరమని, వీటి వల్ల ఖర్చులు ఆదా అవుతాయని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ రైతులకు సూచించారు. వేములూరు, పసివేదల గ్రామాల్లో జీవన ఎరువుల వాడకంపై శుక్రవారం రైతులతో చర్చా గోష్ఠి నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల నైరా ప్రొఫెసర్ డాక్టర్ కె.గురవారెడ్డి, ఎఒ గంగాధర్, విఎఎలు హేమంత్, అభ్యుదయ రైతులు ఇమ్మని ప్రసాద్, శ్రీనివాస్, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణానికి భూమి పూజ

రామచంద్రపురం : పట్టణంలోని నాలుగో వార్డులో రూ.20 లక్షలతో నిర్మించే డ్రెయినేజీ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ ప్లాన్ గ్రాంట్ నిధుల నుంచి దీన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా మధు, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వృక్షాలతో నయా దందా

(మొదటి పేజీ తరువాయి)

భారీ వృక్షాన్ని రోటరీ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలకు సహకారంతో మహా పుష్కర వనానికి తరలించారు.

ఈ వృక్షాల మాటున పెద్ద ఎత్తున వ్యాపారం జరుగుతోంది. వృక్షాలను గుర్తించడం, తరలించడం, తిరిగి వాటిని పునరుజ్జీవింపజేసేందుకు రూ.70 వేల నుంచి రూ.80 వేల వరకు అవుతుంది. ఆ తర్వాత వాటిని వయస్సును బట్టి రూ.7 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు విక్రయిస్తున్నారు. నర్సరీల్లో ప్రస్తుతం ఇలాంటి వృక్షాలు 70 నుంచి 80 వరకూ ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందని భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బోన్సాయ్ మొక్కలకు మంచి డిమాండ్ ఉంది. రకాన్ని బట్టి రూ.వేల నుంచి రూ.లక్షలు వెచ్చించి కొంటారు. సేకరించిన వృక్షాల కొమ్మలు నరికి, రసాయనాలు పూసి ఇంట్లో పెంచుకునే విధంగా బోన్సాస్‌గా మార్చేసి అమ్ముతున్నారు. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో పాత వృక్షాలకు మంచి డిమాండ్ ఉంది. ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు, కార్యాలయాల వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని భారీ వృక్షాలు క్రమంగా తరలిపోతున్నాయి. అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టకపోతే జిల్లాలో భారీ వృక్షాలు దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి.

అవగాహన కల్పిస్తున్నాం

భారీ వృక్షాల తరలింపుపై పలు ఫిర్యాదులు వచ్చాయి. గ్రామాల్లో ప్రైవేటు భూముల్లో రైతుల నుంచి కొంత మంది కొనుగోలు చేస్తున్నారు. స్థానిక సర్పంచ్‌ల నుంచి పర్మిషన్ తీసుకుంటున్నారు. నరికేందుకు ప్రభుత్వ నిబంధనలు అంగీకరించవు. ప్రజా ప్రయోజనాల కోసం చేయాల్సిన పనులకు వృక్షాలను తొలగించాలంటే అనుమతులు తప్పనిసరి. ఇటీవల కడియం నర్సరీల నిర్వాహకులతో దీనిపై సమావేశం కూడా నిర్వహించాము. వృక్షాలను తాము నరికి వేయట్లేదని, పునరుజ్జీవింప చేస్తున్నామంటూ నర్సరీ రైతులు చెబుతున్నారు. నర్సరీలు అటవీశాఖ పరిధిలో లేకపోవడంతో మేము ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశం లేదు. కావున పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో అవగాహన కల్పిస్తున్నాము

- ప్రభాకర్ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి

72 వృక్షాలు తరలింపు

ద్వారపూడి ప్రాంతంలోని వేములపల్లిలో ప్రభుత్వానికి చెందిన చెరువు గట్టుపై ఉన్న మర్రి, రావి జాతికి చెందిన 72 వృక్షాలను అక్రమంగా తవ్వి తరలించారు. స్థానికంగా ఉన్న ఒక నాయకుడి సహకారంతోనే ఈ తతంగం జరిగింది. ఔషధ గుణాలు కలిగిన మర్రి వృక్షాలను లక్షల్లో అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ఈ అక్రమాలపై విచారణ చేయాలి. తరలించిన మొక్కలను స్వాధీనం చేసుకోవాలి. నర్సరీ ప్రాంతాల్లో రెగ్యులర్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ భూముల్లోని వృక్షాల తరలింపును నిరోధించడానికి జిపిఎస్ ట్రాకింగ్, డ్రోన్ సర్వేలు ఉపయోగించాలి.

- అడబాల బాబ్జి, మాజీ ఎంపిపి, మండపేట

ఈశ్వర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - రావులపాలెం

ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్‌ను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఛైర్మన్ ఈశ్వర్ ఎంఎల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈశ్వర మాట్లాడుతూ శాలివాహన సంఘం అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,శాలివాహన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సాగులో సాంకేతిక పరిజ్ఞానం అవసరం

ప్రజాశక్తి - చాగల్లు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వ్యవసాయం ఎంతో తోడ్పాటునిస్తుందని, సాగులో ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై అవగాహన కలిగి వుండాలని కో-ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా, నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మండలంలోని నెలటూరు కళ్యాణమండపం సెంటర్లో ఏరువాక కేంద్రం, రాజమహేంద్రవరం శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు చిత్రపటం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సిహెచ్‌వి.నరసింహారావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, నైరా కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కె.గురవారెడ్డి, ఎఒ వేణు, గ్రామ వ్యవసాయ సహాయకులు పూర్ణిమ, గ్రామ అభ్యుదయ రైతులు తాళ్లూరి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

80 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం, పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం భీమవరానికి చెందిన రాధాకృష్ణ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో ఏడుగురికి శస్త్ర చికిత్సలు అవసరమవుతాయని వైద్యులు బి.సురేష్ తెలిపారు. వీరిని భీమవరం ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు. 23 మందికి కళ్ల జోళ్లు అవసరం అయ్యాయని, వారికి స్వల్ప ధరకే అందిస్తామన్నారు. 70 మందికి ఐడ్రాప్స్, మాత్రలు ఉచితంగా అందించామని క్యాంపు విఆర్ఒ ఎం ఆర్‌సి మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జివివి.సత్యనారాయణ, హాస్పిటల్ సిబ్బంది సిహెచ్.సత్యం, విఆర్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో అనస్థీషియా దినోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

కిమ్స్ హాస్పిటల్ లో ప్రపంచ అనస్థీషియా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కిమ్స్ వైద్య కళాశాల డీన్ డా.ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ మత్తు మందు లేకుండా ఆధునిక శస్త్రచికిత్స అసాధ్యమన్నారు. దీని ఆవిష్కరణ వైద్య శాస్త్రంలో ఒక ముందడుగు అన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుబ్బారావు, డాక్టర్ గోపాలకృష్ణ, మత్తు వైద్యులు డాక్టర్ వై.వి.రావు, మెడికల్ డైరెక్టర్ డా. హరి కిరణ్ వర్మ, డాక్టర్ డాట్ల శరణ్య ప్రసంగించారు. కిమ్స్ ఛైర్మన్ కెవివి.సత్యనారాయణ రాజు, ఎండి. రవి కిరణ్ వర్మ, కిమ్స్ డీన్ డాక్టర్ ఆనంద్ ఆచార్య మత్తు వైద్యుల సేవలను ప్రశంసించారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాయవరం బాణసంచా ప్రేలుడు ఘటన పై దర్యాప్తు కమిటీ ముందు బాధిత కుటుంబాలతో ప్రజా సంఘంలో నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈనెల 8న శ్రీ గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ ఘోర ప్రేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ఉన్నతస్థాయి దర్యాప్తు కమిటీకి ప్రజా సంఘాలు వినతిపత్రం సమర్పించాయి. కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు దూళి జయరాజ్, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమ శంకరం, రిపబ్లిక్ పార్టీ ఇండియా నాయకులు కోన లాజర్ తదితరులు ఐఎఫ్‌టియు చింతా రాజా రెడ్డి, పివైఎల్ నాయకులు వానపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బోధనపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - అమలాపురం

నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు విద్యాబోధనపై దృష్టి సారించాలని జెసి టి.నిషాంతి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు డిఎస్‌సి-2025లో నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి పరిచయ కార్యక్రమానికి డిఇఒ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలోఆర్‌డిఒ కె.మాధవి, డిఇఒ షేక్ సలీం భాష విద్యా శాఖ ఆర్‌జెడి జి.నాగమణి, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి జి.సూర్య ప్రకాశం తదితరులు పాల్గొ న్నారు.

అశ్వ వాహనంపై వెంకన్న

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు శుక్రవారం రాత్రి అశ్వవాహనంపై శ్రీనివాసుడు కల్కి అలంకరణలో యాత్రికులకు దర్శనమిచ్చాడు. ఉదయం వెంకటేశ్వర స్వామి కల్ప వృక్ష వాహన వాహనంపై విహరించారు. జిల్లా జెసి టి.నిశాంతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అశ్వవాహన సేవలో ఎంపీ హరీష్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అనంత కుమారి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మ ణ్యం, ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకట రాజు, డిసి నల్లని సూర్యచక్రధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో మూడు నెలల జైలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలం కాటవరంలో 2021లో జరిగిన చోరీ కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరికి ఒక్కొరికి మూడ నెలల జైలు శిక్ష, రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయ మూర్తి తీర్పు నిచ్చారని ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు. నిందితులు బండి ధర్మరాజు, సికిలే సూర్యచంద్ర అలియాస్ సురేంద్రలపై 2021లో కేసు నమోదు చేశారన్నారు. వారిని కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధించారని తెలిపారు.

పేకాడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి-గోకవరం

కొత్తపల్లిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు తమకు అందిన సమాచారంతో ట్రైనీ ఎస్ఐ పి.నాగమణి, సిబ్బందితో కొత్తపల్లిలో పేకాట శిబిరంపై దాడి చేశారని తెలిపారు. ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి 17 వేల నగదుని స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

అంతర్రాష్ట్ర లారీ దొంగల అరెస్టు

ప్రజాశక్తి - రాజానగరం

జాతీయ రహదారిపై లారీలు దొంగిలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్, నార్త్ జోన్ డిఎస్‌పి వై.శ్రీకాంత్ శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. దివాన్ చెరువు జాతీయ రహదారి గామన్ బ్రిడ్జి సమీపంలో మన్యం గణేశ్వరరావుకు శ్రీకృష్ణ ఇన్‌ఫ్రా లారీ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసు ఉంది. గత నెల 25న వివాహానికి వెళ్తూ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం ఎదురుగా తన స్నేహితుడైన ఎఎన్‌ఆర్ కాటా లారీ యజమాని అబ్బిరెడ్డి నాగేశ్వరరావు పక్కన కాళీ స్థలంలో నాలుగు లారీలు నిలిపి తాళాలు కాటా ఆఫీస్ లో ఇచ్చాడు. మరునాడు ఉదయం వచ్చి చూసే సరికి ఒక టిప్పర్ లారీ అదృశ్యమైంది. దీనిపై అబ్బిరెడ్డి నాగేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా కొవ్వూరు మండలం దొమ్మేరు సమీపంలో లారీని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా ఖోహి తాలుకా ధహెూటా గ్రామానికి చెందిన షాకత్ ఖాన్, అల్వార్ జిల్లా శేపూర్ గ్రామానికి చెందిన జమాన్ ఖాన్, సోహిల్, హైదరాబాద్ వనస్థలపురానికి చెందిన మహ్మద్ ఫసిఉద్దీన్‌లను అరెస్టు చేవారు. లారీ విలువ రూ.42 లక్షలు ఉంటుందని తెలిపారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న ఎస్ఐ ఎస్.ప్రియకుమార్, హెడ్ కానిస్టేబుల్ అమ్మిరాజు, పిసిలు నరేష్ రాజు, సత్యనారాయణ, సురేష్, బివి రమణఅను అభినందించారు.

బాలుడి కిడ్నాప్ కేసును చేధించిన పోలీసులు

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 15న అర్ధరాత్రి గుడారంలో నివసిస్తున్న దేవర కోటేష్ అయిదేళ్ల కుమారుడు అపహరణకు గురికాగా కేసును పోలీసులు చేంచారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిందితురాలిని హాజరు పరిచి కిడ్నాప్ వివరాలను డిఎస్‌పి డి.శ్రీహరి రాజు వెల్లడించారు. సామర్లకోట సత్య నారాయణపురంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి కింది భాగంలో నెల్లూరు జిల్లాకు చెందిన బుడబుక్కలు సామాజిక తరగతికి చెందిన దేవర కోటేష్ కుటుంబం కుటుంబం గుడారం ఏర్పాటు చేసుకుని యాచక వృత్తి చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 5వ తేదీ రాత్రి అయిదేళ్ల కుమారునితో కలిసి నిద్రపోగా మధ్య రాత్రిలో కోటేష్ భార్య నిద్రలేచి చూడగా కుమారుడు కనిపించకలేదు. దీంతో 6న వారు తమకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సామర్లకోట టిడ్‌కో గృహ సముదాయాలకు చెందిన కేతినీడి దేవి బాలుని పెంచుకునేందుకు అపహరించినట్టు తేలిందన్నారు. ఆమెను అరెస్ట్ చేసి బాలుని స్వాదీనం చేసుకుని తల్లిదండ్రులకు అప్ప గించినట్టు చెప్పారు. స్థానిక సిఐ కృష్ణ భగవాన్, పెద్దాపురం ఎస్ఐ పివిఆర్.మూర్తి, స్థానిక సిఐ ఎ.కృష్ణ భగవాన్ పాల్గొన్నారు.

నిందితులకు జైలు లేదా జరిమానా

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇంటిపై దౌర్జన్యం చేసిన వారిని 15 నెలల జైలు శిక్ష లేదా ఒక్కొక్కరు రూ.11 వేల జరిమానా చెల్లించాలని రామచంద్రపురం ఎజిఎఫ్‌సిఎం కోర్టు తీర్పునిచ్చిందని శుక్రవారం ద్రాక్షారామం ఎస్ఐ ఎం.లక్ష్మణ్ తెలిపారు. వివరాలు ఇవి..మండలంలోని జగన్ నాయకులపాలెంలో దుప్పలపూడి నాగమణి ఇంటి సరిహద్దుపై కొండ్రెడ్డి వెంకట సత్యనాయుడు, కొండేపూడి శ్రీ ప్రసాదరావులు దౌర్జన్యం చేశారు. ఆమె సరిహద్దులోని బాత్రూంను, వాటర్ పైప్‌లైన్, పవర్ మోటర్‌ను జెసిబి తీసుకొచ్చి ధ్వంసం చేశారు. ఈ ఘటనపై 2022లో బాధితురాలు ద్రాక్షారామం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ తులసీరామ్ నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించారు. ఈ కేసుపై రామచంద్రపురం ఎజిఎఫ్‌సిఎం కోర్టు విచారణ జరిపి నేరం రుజువు కావడంతో నిందితులపై విధంగా తీర్పునిచ్చింది. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రామ తులసి వాదించారని ఎస్ఐ వివరించారు.

CHANGE OF NAME

I,**SANAKAYALA VEERANJANEYULU** (NEW NAME), S/O NARASIMHARAO, D.NO. 3-52, CHEEPURUGUDEM, NALLAJERLA (M), E.G.DT. IS INFORM ALL THE PEOPLE THAT, IN MY PASS PORT BEARING NO.P5223665, MENTIONED MY NAME WRONGLY AS **SENAKKAYALA VEERANJANEYULU** (OLD NAME). SO, TODAY ONWARDS ALL MY TRANSACTIONS MADE BY MY NEW NAME.

యువకుడిని రక్షించిన ట్రైనీ ఎస్ఐ

ప్రజాశక్తి -గోపాలపురం

కుటుంబ కలహాలతో చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఇంజినీరింగ్ విద్యార్థిని ట్రైనీ ఎస్ఐ శివగణేష్, కానిస్టేబుల్ విజయ్ కలిసి రక్షించారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరపల్లి మండలం దుద్దుకూరుకు చెందిన పురిటిగడ్డ భాను ప్రకాష్(22) అనంతపురం జెఎన్‌టియులో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల సెలవుల కోసం స్వగ్రామానికి వచ్చాడు. కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురై, ఆవేశంలో మండలంలోని చెరుకుమిల్లి గ్రామ శివారులో ఉన్న చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవాల నుకున్నాడు. దీన్ని తన వాట్సాప్ స్టేటస్‌లో పెట్టాడు. ఇది గమనించిన అతని మిత్రుడు అనంతపురం నుంచి 112కు సమాచారం అందించాడు. వెంటనే గోపాలపురం ట్రైనీ ఎస్ఐ శివగణేష్, కానిస్టేబుల్ విజయ్ కలిసి మూడు నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుని, చెరువులో మునుగుతున్న భాను ప్రకాష్‌ను గమనించి కాపాడు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కడియం

కడియపులంక పంచాయతీ పరిధి వెంకాయమ్మ పేట వద్ద జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడని సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మృతుడి వయస్సు 25నుంచి 30 ఏళ్ల మధ్య ఉంటుందని అన్నారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఎవరికైనా మృతుని వివరాలు తెలిస్తే 94407 96587, 86394 17879.నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

IN THE COURT OF THE III Addl.DISTRICT JUDGE AT KAKINADA

AS.No.125/2025

Between:-
1. Karanam Nagesh Chakravathy
2. Karanam Subhadra

...Appellants/Defendants

And

Penkey Venkatesh ...Respondent/Plaintiff

To

Penkey Venkatesh,S/o.Venkata Ramana Aged 42year's, Business R/o.D.No.64-15-10/1, Narasanna Nagar, Kakinada, Kakinada District

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంటు/వాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా మరియు పోస్టల్ ద్వారా నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్యేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.04-11-2025** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Dr.మేడపాటి ధర్మారెడ్డి
A.U.V.స్వామి,
న్యాయవాదులు,ప్రతాప్‌నగర్,
కాకినాడ,సెల్.8090505050

అమలాపురం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా దివాకర్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వివిఎస్.దివాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు అమలాపురం తహశీల్దార్‌గా పని చేసిన అశోక్ ప్రసాద్ ఎసిబి అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. దీంతో అమలాపురం తహశీల్దార్ పోస్ట్ ఖాళీ ఏర్పడడంతో ఉప్పలగుప్తం తహశీల్దార్‌గా పనిచేస్తున్న దివాకర్‌కు ఎఫ్‌ఎసి హోదాలో అమలాపురం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా బాధ్యత లను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పాస్ పోర్ట్ పడిపోయినది

అయినవిల్లి మండలం కొండుకుదురు పెట్టావారి పేట కు చెందిన పెట్టా దుర్గమ్మ W/o ముక్కోటి శివ శంకర్ కు చెందిన **V1059457** నెంబరు కల పాస్ పోర్ట్ పడిపోయినది. జిరాక్స్ నిమిత్తము **02-10-2025**వ తేదీన కొండుకుదురు పెట్టావారి పేట నుండి అనాతవరం వచ్చు చుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్ కు అందజేయగలరు.

పెట్టా దుర్గమ్మ
W/o ముక్కోటి శివ శంకర్
డోర్ నెంబర్ 3-139,పెట్టావారి పేట
కొండుకుదురు, అయినవిల్లి మండలం,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ :7095488841

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా పిఠాపురం మండలం, కందరాడ గ్రామం పిల్లావారి వీది డోర్‌నెం.3-82/1రు కాపురస్తులు కుంచే లక్ష్మణరావు గారి కుమారులు **కుంచేసతీష్ మరియు కుంచే దుర్గారావు** అను మేము యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మాయొక్క ఆస్తికి సంబందించిన **ది.23-01-2023** తేదిన కుంచే దుర్గారావు మరియు కుంచే సతీష్ మేము గొల్లకోట నాగ దుర్గ రవికుమార్ వారి వద్దనుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.689/2023(SRO పిఠాపురం) గల దస్తావేజునకు సంబందించిన అనగా లింకు దస్తావేజు ది.29-06-2015 తేదిగల విక్రయ దస్తావేజు **నెం.3693/2015** (SRO పిఠాపురం)రు గల ఒరిజినల్ విక్రయ దస్తావేజును జిరాక్స్ నిమిత్తం ది.25-09-2025 తేదిన మా ఇంటినుండి ఉప్పాడ సెంటర్‌లోగల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో మా యొక్క ఒరిజినల్ విక్రయ దస్తావేజు పోయినది. ఎంత వెతికినను దొరికియుండ లేదు. కావున ఎవరికైన ఈ యొక్క విక్రయదస్తావేజు దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కుంచే సతీష్
తండ్రి లక్ష్మణరావు, డోర్‌నెం.3-82/1
పిల్లావారి వీధి, కందరాడ గ్రామం
పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా
సెల్.9154208001

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

I.P.No.3/2019

Between:-

నల్లా నాగ ప్రసాద్ ...పిటిషనరు

మరియు

పెద్దిరెడ్డి రాంబాబు వగైరా ...రెస్పాండెంట్లు

To.

R-4) కుంపట్ల మధుబాబు S/o. Not Known,
కురసాలవారి వీధి, కొంకాపల్లి, అమలాపురం మండలం.

R-15) కల్వకొలను బుజ్జి S/o. Not Known,
కల్వకొలను వీధి, అమలాపురం

R-19) గవర సోమేశ్వరస్వామి S/o. ఆంజనేయులు
A.వేమవరం,అమలాపురం రూరల్ మండలం.

యిందలి పిటిషనరు మీకు మరియు యితరులకు తీర్చవలసిన రుణములు తీర్చలేక తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయమని వగైరా పరిహారములు కోరుతూ పిటిషను దాఖలు చేయగా, సదరు పిటిషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశ్య పూర్వకముగా కాలయాపన చేయుచున్నందున సదరు పిటిషను **ది.23-10-2025** నాటికి మీ హాజరు కొరకు వాయిదా వేసినారు కావున ఆరోజు ఉదయం **10.30ని॥లకు** లగాయితు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు ఏమైన ఉన్నయెడల తెలుపుకోవలెను. లేని ఎడల సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల రీత్య తెలియజేయడమైనది.

N.S.N.Murthy
అమలాపురం పిటిషనరు తరపు నాయవాది
ది.30-09-2025 సెల్.9441767978

ఇద్దరు నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

దేవాలయం తలుపులు పగలగట్టి వెండి దొంగిలించిన వ్యక్తులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 9న మండలంలోని పేరవరం గ్రామంలో వేంకటేశ్వర స్వామి గుడిలో ముగ్గురు దుండగులు తలుపులను పెకలించి వెండి కిరీటం, శంకుచక్రం, శఠ గోపురం, అభయ హస్తాలు చోరీ చేశారు. ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎస్.రాము శుక్రవారం పిచ్చుకలంక వద్ద ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కొత్తపేట కోర్టు లో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఒక వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : YALAMANCHALI

O.S.No.275/2022

Between:

Jithuka Yesu ...Plaintiff

and

Saligram Srinivasa Rao and Another ...Defendants

DEFENDANTS:

1) Saligram Srinivasa Rao, S/o. (Late) Tambeswararao, Aged 50 Years, business, D.No.38-2-6/4, Rajaji Street, Nelli Appanna Centre, Kakinada, KJCJ.

2) Saligram Satyavathi, W/o. Saligram Srinivasa Rao, Aged 45 years, Business, D.No.38-2-6/4, Rajaji Street, Nelli Appanna Centre, Kakinada, KJCJ.

సదరు పై నెంబరు గ్రంథమున ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ఎన్నిమార్లు సమన్లు జారీ చేయించినప్పటికీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది.29-10-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరై, మీరు స్వయంగా కానీ మీ ప్లీడరు గారి ద్వారా గానీ మీ అభ్యంతరములు తెలియచేసుకోవలెను, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// By Court Order //

KATTA BAHUDEVATA PRATAP KUMAR, BATHALA NARESH, Advocates
D.No. 9-11-23, Flat No. 4, R.K. Apartments,
Nookalamma Temple Street, Gandhi Nagar
KAKINADA - 4. Cell: 98480 36321

కాకినాడ 4వ జిల్లా జడ్జి గారి కోర్టులో

G.O.P. 74/2025

Between:

1.శ్రీమతి అయలూరి మోహిని పార్వతి
2. అయలూరి కార్తికేయ ఈశ్వర జగన్నాధ్
(మైనరు రిప్రజెంటెడ్ బై మదర్ శ్రీమతి అయలూరి మోహిని పార్వతి) ...పిటీషనర్లు

మరియు

నిల్ ...రెస్పాండెంట్

టు :

ది జనరల్ పబ్లిక్

పైన తెలిపిన పిటీషనర్లు ఉభయులు పై నెంబరుగల పిటీషన్ G.O.P.74/2025 ను పై కోర్టువారి ముందు దాఖలు చేసి, షెడ్యూలు ఆస్తిలో మైనరైన 2వ పిటీషనరు యొక్క అనిర్ధిష్ట వాటాను క్రయ పర్చుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరివున్నారు. ఈ పిటీషన్ పై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు వున్నను, వారు తమ అభ్యంతరములను **ది. 06-11-2025** వ తారీకు **ఉదయం 10 గంటలకు** పై కోర్టు వారి ముందు హాజరై తెలుపుకొనవచ్చును. లేనిచో అభ్యంతరములు లేనివిగా పరిగణించి కోర్టు వారు ఈ పిటీషన్ పై తగు తీర్పును ఇవ్వగలరు.

షెడ్యూల్ ఆస్థి వివరాలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రిజిస్ట్రీ, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామ పంచాయితి, రామేశ్వరం గ్రామం లో అప్రువుడ్ లే అవుట్ P.R.No.27, Dt:07-08-1984 ప్రకారం 532.40 చ॥గ॥ స్థలాన్ని ప్లాట్‌లుగా విభజించగా, ప్లాట్ నెం.35 లో 57.78 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలం మరియు ప్లాట్ నెం.36 లో 106.88 చ॥గ॥ ఖాళీ నివేశన స్థలం వెరశీ ఏకప్రతిగా ఉన్న 164.66 చ॥గ॥ విస్థిర్ణం గల నివేశన స్థలానికి కోలతలు మరియు **హద్దులు: తూర్పు:** 52'-0" - ప్లాట్ నెం.36 లో తోటకూర కృష్ణ గారి మిగిలిన స్థలం. **పడమర:** 52'-0"-ప్లాట్ నెం.35 లో కొప్పెల్ల సూర్య వెంకటరమణ గారి మిగిలిన స్థలం. **ఉత్తరం:** 28'-6"-20 అడుగుల వెడల్పు గల రోడ్డు. **దక్షిణం:** 28'-6"-ప్లాట్ నెం.38 లో స్థలం కొంత, ప్లాట్ నెం.37 స్థలం కొంత.

(పై హద్దులలో గల స్థలంలో 1/2వ వంతు అనిర్ధిష్టపు వాటా స్థలం 82.33 చ॥గ॥) దారి మార్గాలు, నీటివనరులు సమస్తం ఈజిమెంట్ హక్కులతో సహా. కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన జారీ చేయడమైనది.

యస్.కె. మొహిద్దీన్
యస్. ఏజాజుద్దీన్, యస్.హజరత్ అలి,
అడ్వకేట్స్, #20-4-27, మొహిద్దీన్ స్ట్రీట్, కాకినాడ.
కాకినాడ.
ది. 17-10-2025 సెల్: 9440109900

యు.కొత్తపల్లిలో సభలో పాల్గొన్న బేబిరాణి

సిఐటియు కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-తుని

తునిలో శుక్రవారం సిఐటియు మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. 8 రంగాలతో 15 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. తుని మండల కన్వీనర్‌గా నక్కెళ్ల శ్రీనివాస్, కో కన్వీనర్‌గా వై.ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి మాట్లాడారు. కమిటీ సభ్యులుగా జి.రమణ బి.గణేష్, నూకరత్నం, శ్రీదివ్య, సుబ్బలక్ష్మి, గంగాభవాని, నాగమణి, చిన్నారి, సంతోషి, రాజేశ్వరి, సాత్విక, దేవీప్రసన్న ఎన్నికయ్యారు.

యు.కొత్తపల్లి సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. ఎండపల్లిలో సీతారాం ఏచూరి నగర్‌లో కాళ్ల నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల కన్వీనర్‌గా కెవివి.సత్యనారాయణ, 15 మంది కో కన్వీనర్‌లుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జి.అప్పారెడ్డి, జి.శ్రీను, ఎం.సూరిబాబు, ఎస్.సింహాచలం, డి.సోమరాజు, సిహెచ్.సాంబశివకుమార్, కె.నాగేశ్వరావు, ఎం.ఆశాజ్యోతి, డి.పద్మ, పి.సుశీల, పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒగా శంకరనారాయణ

ప్రజాశక్తి- తాళ్లరేవు

గ్రామపంచాయతీ కార్యదర్శి నున్న శంకర నారాయణ డిప్యూటీ ఎంపిడిఒగా ప్రమోషన్ పొందారు. కాట్రేనికోన డిప్యూటీ ఎంపిడిఒగా ఆయనకు ప్రమోషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

బాలికల హక్కులపై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికల హక్కులు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తాళ్ళరేవు హైస్కూల్లో ఐసిడిఎస్, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిపిఒ శ్రీదేవి, సూపర్‌వైజర్లు నిభావని, కనకరత్నం, రమణి అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

మహిళకు కారుణ్య నియామకం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

యర్రవరానికి చెందిన షేక్ నాగూర్ బీబీకి ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ శుక్రవారం కారుణ్య నియామకపత్రం అందజేశారు. నాగూర్ బీబీ భర్త షేక్ శ్రీనివాసరావు ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీలో విధులు నిర్వహిస్తూ 2022లో అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటినుండి బీబీ తన ఇద్దరు కుమారుల సంరక్షణ కష్టం కావడంతో కూటమి నాయకుల కృషితో నాగూర్ బీబీని ప్రత్తిపాడు మార్కెట్ కమిటీలో నియమించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు, కొమ్ముల కన్నబాబు, బస ప్రసాద్, జ్యోతుల పెదబాబు, బొదిరెడ్డి గోపి, ఇళ్ల అప్పారావు ఉన్నారు.

రక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి

బాలికా రక్షణ చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని హెల్త్ ఎడ్యుకేటర్ నాగరాజు అన్నారు. యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలల హక్కులు, బాల్య వివాహాల అనర్థాలు. ఫోక్సో వంటి చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఛత్రపతి శివాజీ, అధ్యాపకులు టి.నాగేశ్వరరావు, కె.రమేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కాకినాడ

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎస్‌పిశ్రీహరిరావు

ప్రపంచ ట్రామా దినోత్సవం సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పోలీస్ శాఖ సహకారంతో మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యాన శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి కెవివి.సత్యనారాయణ, ఎఆర్ డిఎస్‌పి విజి.శ్రీహరిరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాయన్నారు. కాకినాడ జిల్లాకు మెడికవర్ హాస్పిటల్స్ అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవలు గురించి తెలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదం తర్వాత గడిచే ప్రతి నిమిషం అమూల్యం అన్నారు. గాయాల తీవ్రత తక్కువగా కనిపించినా, అంతర్గత రక్తస్రావం లేదా నరాల గాయాలు ప్రమాదకరం అవుతాయన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ట్రామా రెడీ హాస్పిటల్‌కు తరలించడం ప్రాణరక్షణలో, అవయవ రక్షణలో కీలక ప్రక్రియ అని తెలిపారు. డాక్టర్ మణికంఠ ప్రసన్న కుమార్ మాట్లాడారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రీన్ దీపావళి

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రీన్ దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. దీపావళి ప్రధాన ఉద్దేశాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రీన్ దీపావళి వేడుకలు నిర్వహించారు. దీపాల రంగవల్లులతో విద్యార్థులు అలరించారు. మట్టి ప్రమిదల తయారీ, చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు వారి ప్రతిభను చాటి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని, రాహుల్, నాని పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ జ్యోతుల పుట్టిన రోజుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గండేపల్లి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న తోట నవీన్

నీలాద్రిరావుపేటలోని పరిణయ ఫంక్షన్ హాల్లో శనివారం ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పుట్టిన రోజు వేడుక నిర్వహణకు టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్‌తో కలిసి నవీన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నేషనల్ హైవేకి ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇక్కడికి వచ్చే వెహికల్స్‌కు పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తామన్నారు. వేలాదిమంది అభిమానులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడా చేసినట్టు నవీన్ తెలిపారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, తోట రవి, వీరం రెడ్డి కాశిబాబు, జనపరెడ్డి సుబ్బారావు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సిఎం, పెనుమర్తి భాస్కరరావు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

కేన్సర్‌పై సమాజంలో అవగాహన పెంచడం చాలా అవసరమని, చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించితే రేపటి సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆంకాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ధూబచర్లలోని శ్రీ సంఘమిత్ర విద్యాలయంలో హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, సంయుక్త ఆధ్వర్యంలో 'క్యాన్సర్ అవగాహన వాక్‌థాన్'ను నిర్వహించారు. లయన్స్ క్లబ్, పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ అంబటి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ అంబటి సంఘమిత్ర, వైస్ ప్రిన్సిపల్ రవివర్మ, పార్డ్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుల సమ్మెకు సంఘీభావం

ప్రజాశక్తి - సీతానగరం

ప్రభుత్వ వైద్యుల సమ్మెకు సంఘీభావంగా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వైద్యుల సమ్మెను విరమింప చేయాలని, వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు, పిహెచ్ఎన్‌కె.ఆదిలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ బాబ్జి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆసుపత్రి ఒపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై ప్రజలందరికీ మేలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలందరికీ మేలు జరుగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నవీన్ ప్రారంభించారు. అనంతరం అసిస్టెంట్ మోటార్ ఎంవిఐ కాశీ విశ్వేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో నవీన్ మాట్లాడారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిపి తోట రవి, టిడిపి నాయకులు అడపా భరత్, బోండా రాజేష్ పీలా మహేష్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దుర్గారావు, రాజా, జగ్గంపేటలోని ఐదు ఆటో యూనియన్ అధ్యక్షులు గుంపాన దొరబాబు, వట్టిపల్లి దుర్గాప్రసాద్, రాయుడు వెంకటరమణ, కేదాసు రాజు, మంజేటి సత్యనారాయణ, చీకట్ల నాగరాజు, బి.సూరిబాబు పాల్గొన్నారు.

గ్రౌండ్ అభివృద్ధి పనులు చేయిస్తున్న సత్యనారాయణ

సొంత నిధులతో హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధి

ప్రజాశక్తి-గండేపల్లి

యల్లమిల్లిలో హైస్కూల్ ప్లేగ్రౌండ్ పిల్లలు ఆడుకోవడానికి అనువుగా లేకపోవడంతో టిడిపి గ్రామ అధ్యక్షుడు సుంకవిల్లి సత్యనారాయణ తన సొంత నిధులు రూ.20 వేలతో ఆట స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆటలాడుకుంటూ శరీరాన్ని ధృఢంగా చేసుకుని వారి ఆరోగ్యం కాపాడుకోవడమే కాక స్పోర్ట్స్‌లో మంచిబ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి బాబ్జి పాల్గొన్నారు.

అధిక దిగుబడులకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

మామిడి, జీడిమామిడిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టినప్పుడే అధిక దిగుబడులు వస్తాయని కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్‌వి.రఘునందన్ సూచించారు. శుక్రవారం మండలంలోని బలభద్రపురంలో ఉద్యానవన పంటల యాజమాన్య పద్ధతులపై శిక్షణ సదస్సు నిర్వహించారు. ఉద్యాన అధికారి ఎ.శ్రీవల్లి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునందన్ ఎరువుల వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మరోతి కృష్ణ, ఎర్ర పరమేశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న ముదునూరి కృష్ణంరాజు

నిరుపేదలకు అండగా ఉంటా

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్, వైసిపి నర్సాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం పోతులూరులో అనారోగ్యంతో బాధపడుతున్న సాగరపు సత్తి బాబును ఆయన పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడానికి ఎంఎంఆర్ ట్రస్ట్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, చెక్కపల్లి నాగేశ్వరరావు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు పాల్గొన్నారు.

సిఆర్‌పిలకు ఒకరోజు శిక్షణ

ఉండ్రాజవరం : మండలంలోని వేలివెన్ను సంపద తయారీ కేంద్రం వద్ద శుక్రవారం సిఆర్‌పిలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా రిసోర్స్ పర్సన్, కో-ఆర్డినేటర్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 70 మంది ఈ శిక్షణా కార్యక్రమానికి హాజర య్యారని ఇఒపిఆర్‌డి ఆంజనేయ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉప సర్పంచ్ బి.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి టి.శేషుబాబు, డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన

ఉండ్రాజవరం : ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్‌పై మద్యం కొనుగోలుదారులకు అవగాహన కల్పించామని నిడదవోలు ఎక్సైజ్ ఎస్ఐ ఐఎన్ఎస్. బాలాజీ తెలిపారు. శుక్రవారం మండలంలోని మద్యం దుకాణాల వద్ద కొనుగోలు దారులకు దీనిపై అవగాహన కల్పించామన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌పి వరదరాజన్

పొగాకు అనర్థాలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

యానాం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పొగాకు రహిత యువజన ప్రచారం 3.0 కార్యక్రమాన్ని ఎస్‌పి వరదరాజన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. స్థానిక సర్వ శిక్ష అభియాన్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులకు పొగాకు వినియోగ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి వరదరాజన్ మాట్లాడుతూ పొగాకు కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పొగాకు మత్తు పదార్థాల నుంచి యువతను రక్షించడానికి ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. యువతలో పొగాకు వాడకాన్ని నివారించడమే లక్ష్యం అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ మాట్లాడుతూ సిగరెట్, బీడీ, పాన్‌పరాగ్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎస్‌పి వరదరాజన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పునీత్ రాజ్, కట్టా సుబ్బరాజు, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు, వాసంశెట్టి ఆనంద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న అధికారులు

శ్రీకృష్ణదేవరాయలుకు పలువురి నివాళి

ప్రజాశక్తి - యానాం

శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ అంకిత్ కుమార్ పూలమాలలు వేసి నివాళ అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వరదరాజన్, ఎస్ఐ పునీత్ రాజ్, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు, పిఆర్ఒ ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు వర్ష

ప్రజాశక్తి-రౌతులపూడి

రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దార్లపూడి వర్ష శుక్రవారం కాకినాడలో నిర్వహించిన క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజ్ అంశంపై జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొని ప్రథమ స్థానం సాధించి బహుమతి అందుకుంది. శనివారం విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు అర్హత సాధించింది.

వైసిపి యూత్ కార్యదర్శిగా తాతాజీ

ప్రజాశక్తి-రౌతులపూడి

వైసిపి యువజన విభాగం కార్యదర్శిగా మండలంలోని మల్లంపేటకు చెందిన పాలుపర్తి తాతాజీ నియమితులయ్యారు. తాతాజీ 2016 నుంచి కొన్నేళ్లు పార్టీ మండల అధ్యక్షునిగా పని చేశారు. తాతాజీ వైసిపి యువజన విభాగం కార్యదర్శిగా నియామకంపై రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీలు, జెడ్‌పిటిసి గొల్ల లక్ష్మణమూర్తి, శరణం శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు చింతకాయల సత్యనారాయణ అభినందించారు.

వసతి గృహాల్లో ప్రత్యేక బృందం పరిశీలన

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-కాకినాడ

నగర పరిధిలోని 29 వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నారని ఇన్‌ఛార్జి కమిషనర్ కెటి.సుధాకర్ అన్నారు. ఇటీవల ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం సాంబమూర్తి నగర్‌లోని అంబేద్కర్ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ప్రత్యేకాధికారి కెటి.సుధాకర్, అర్బన్ తహశీల్దార్ జితేంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, వాటర్ వర్క్స్ డిఇ డి.లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్‌వైజర్ రాంబాబు కలిసి సందర్శించారు. వంటగది, స్టోర్ రూం, బాత్రూములు, ఆవరణ పరిశుభ్రత తదితర అంశాలను వారు పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపల్ సత్యవతి విద్యార్థులు

హాస్టల్‌లో స్టోర్ రూమును పరిశీలిస్తున్న సుధాకర్

ఎదుర్కొంటున్న ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్, శ్లాబ్ లీకేజీ వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన "ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కార వేదిక"లో జిల్లా అధ్యక్షుడు పి.గిరి ప్రసాద్ వర్మ నాయకత్వంలో ఎపిజిఇఎ నాయకుల బృందం పాల్గొని ఈ విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయిలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా ఉద్యోగుల సమస్యలు వేగంగా పరిష్కరించొచ్చన్నారు. 12వ పిఆర్‌సి అమలు, పెండింగ్ డిఎలు, ఇతర బకాయిల చెల్లింపు, సిపిఎస్ రద్దుపై ఎపిజిఇఎ నిరంతరం పోరాడుతుందన్నారు. మహిళా ఉద్యోగుల కోసం టాయిలెట్ సౌకర్యాలు, లంచ్‌రూములు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా రక్షణ కమిటీలు గుర్తింపు సంఘాలతో సమన్వయం చేయాలన్నారు. ప్రతి శాఖలో సీనియారిటీ లిస్టులు ఏడాదికోసారి రూపొందించాలన్నారు. సర్వీస్ రిజిస్టర్ల వార్షిక వెరిఫికేషన్, ప్రతి కార్యాలయంలో సిటిజన్ చార్టర్ ప్రదర్శన, సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగులపై రాజకీయ ఒత్తిళ్ళు, అనుచిత ప్రవర్తనలకు వ్యతిరేకంగా చట్టబద్ధ చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై డిఆర్ఒ మాట్లాడుతూ కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్‌ను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి.హెచ్.ఎస్. వెల్సన్ పాల్, సహాధ్యక్షుడు చాంబర్లీన్, ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, పి.రవికుమార్, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలికలను రక్షించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

బాలికల ప్రాధాన్యత గుర్తించి వారిని రక్షించుకోవాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో బాలికా సంరక్షణ అంశంపై బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, ప్రసూతి విభాగంలో ఉన్న మహిళలు, సిబ్బందికి ఆడపిల్లల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. లింగ సమానత్వం, తగ్గిపోతున్న ఆడపిల్లల నిష్పత్తి, లింగ ఆధారిత గర్భనిరోధం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ఆడపిల్లల జనన నిష్పత్తి తగ్గిపోతోందనే విషయం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతి ఆడపిల్ల పుట్టుకను సంతోషంగా స్వాగతించి, ఆమెకు సమాన హక్కులు, గౌరవం, విద్యా అవకాశాలు ఇవ్వడం మనందరి బాధ్యతని, సమాజ అభివృద్ధి మహిళా సాధికారత ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ మెహర్ కుమార్, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ అనురాగమయి పాల్గొన్నారు.

అల్లిపూడిలో ఎంఎల్ఎ దివ్య ప్రజాదర్బార్

ప్రజాశక్తి-కోటనందూరు

అల్లిపూడిలో శుక్రవారం ప్రభుత్వ విప్, తుని ఎంఎల్ఎ యనమల దివ్య ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ రాజకీయ వివక్ష చూపకుండా అర్హత కలిగిన ప్రతి అర్జీదారునికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. అల్లిపూడిలో దళిత కాలనీకి వెళ్లే తాండవ రిజర్వాయర్ వంతెనను వెడల్పు చేస్తామని దళితులకు హామీ ఇచ్చారు. ఏడాదిన్నర పరిపాలనలో అల్లిపూడికి సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూ.64 లక్షల వెచ్చించినట్లు తెలిపారు. ఈ ప్రజా దర్బార్‌లో 102 ఫిర్యాదులు అందజేయాలని ఎంపిడిఒ పి.వెంకటనారాయణ, ఇన్‌ఛార్జి తహశీల్దారు తెలిపారు. అత్యధికంగా పెన్షన్లు, ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఎ.బుల్లిబాబు, అంకంరెడ్డి గోపి, రుత్తల శ్రీనివాస్, నెమ్మాది సత్యనారాయణ, ముప్పిడి జమీలు, తుని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అంకంరెడ్డి రమేష్, సొసైటీ అధ్యక్షుడు పెనుముచ్చు నాగేశ్వరరావు, యనమల రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంచుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రభుత్వ పాఠశాలలో క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందని, పిఎంశ్రీ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తోందని ఎంఇఒలు వై.శివరామ కృష్ణయ్య, పి.వుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన మినీ జిమ్, నెట్ బాల్ కోర్టులను ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో మినీ జిమను కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, స్పోర్ట్స్ మెటీరియల్ రూమ్‌ను ఎస్ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్, నెట్ బాల్ కోర్టును జనసేన పార్టీ నాయకులు సరోజ వాసు, అడబాల కుమారస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడీ

నెట్ బాల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎంఇఒ

పి.సుధారాణి, ఎస్ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్, టీచర్లు కెజె.భవాని, ఎన్.హరనాథ్, శిరీష, బబిత పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో అక్షర విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - జగ్గంపేట

బెంగుళూరు కర్ణాటక అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అక్షర జూనియర్ కళాశాల విద్యార్థి ఎం.రేవంత్ ప్రతిభ కనపర్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ నీలం చక్రధర్ తెలిపారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో కళాశాల ఛైర్మన్ పాటంశెట్టి సతీష్ బాబు, కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్ విద్యార్థి రేవంత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ పవర్ జిమ్ అధినేత కోచ్ బి.కన్నారావు ఆధ్వర్యంలో విద్యార్థి రేవంత్ డెడ్ లిఫ్ట్, బెంచ్ ప్రెస్‌లో 220 కేజీలు లిఫ్ట్ చేసి రెండు బంగారు పతకాలు సాధించారని తెలిపారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థి రేవంత్‌ను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది.

రైల్వే స్టేషన్‌లో సమస్యలపై వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ కోరారు. శుక్రవారం స్టేషన్ మేనేజర్ రమేశ్, రైల్వే అధికారులకు వినతిపత్రాలు అందించారు. రైల్వే స్టేషన్లో రెండో ఫుట్‌పాత్ బ్రిడ్జి, ఎస్కలేటర్ వంటి ప్రధాన సౌకర్యాలు కల్పించాలని కోరారు. జిల్లాలో అతి ప్రధానమైన రైల్వే జంక్షన్ సామర్లకోటలో ఉన్నందున స్టేషన్‌లో మౌలిక సదుపాయాలను మెరుగు పరచాలని కోరారు.

కెజిబివి పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-శంఖవరం

శంఖవరంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను జిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ రూమ్స్, వాషరూమ్స్, డార్మిటరీస్, సిక్ రూమ్, ఆర్ఒ ప్లాంట్, కిచెన్ షెడ్, డైనింగ్ రూమ్‌ను పరిశీలించారు అంతేగాక పాఠశాల, హాస్టల్ పరిసరాలు, మందులు, వాటి ఎక్స్‌పైరీ డేట్ చెక్ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అన్ని తరగతులకూ వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలకు కావాల్సిన అవసరాలను ప్రిన్సిపల్ బాలమణిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎ.తాతారావు, డిప్యూటీ ఎంపిడిఒ వై.నాగలక్ష్మి పాల్గొన్నారు.

వైసిపి సంయుక్త కార్యదర్శిగా దాసరి

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా దాసరి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం సిఫార్సుతో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు సుంకర చిన్నా, వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సుంకర వీరబాబు, ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలేటి రాంప్రసాద్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కోసిన అరుణ్‌కుమార్, యువజన విభాగం మండల అధ్యక్షులు బొర్రా శేఖర్, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ సండూరి బుజ్జిలు ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పచ్చదనానికి అధిక ప్రాముఖ్యత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేలా పంచాయతీ ఆవరణతో పాటు గ్రామంలో పలు ప్రదేశాల్లో వివిధ రకాల మొక్కలు నాటినట్లు సర్పంచ్ బొక్కా శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మొక్కలు నాటి, వాటిని వదిలి వేయకుండా వాటి పరిరక్షణ కూడా తప్పనిసరిగా చేపట్టాలన్నారు. గ్రామ ప్రధాన రహదారి నానుకుని, పంచాయతీ ఆవరణలో చెరువు చుట్టూ నాటిన మొక్కల లో పెరిగిపోయిన కలుపు మొక్కల నివారణకు సొంత డబ్బులు వెచ్చించి, కలుపు మందు పిచికారీ చేయించానన్నారు.

'చంద్రబాబు కల్తీ ముఖ్యమంత్రి'

ప్రజాశక్తి-కడియం

చంద్రబాబు కల్తీ ముఖ్యమంత్రి అని వైసిపి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని జేగురుపాడులో సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షులు వై.స్టాలిన్ ఆధ్వర్యంలో శుక్రవారం రచ్చబండను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. వైఎస్ఆర్ ప్రతి ఇంటా ఇంజినీరింగ్ విద్యార్థి ఉండాలని నూతన కళాశాలలు నెలకొల్పి, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారన్నారు. దానిని చంద్రబాబు నాయుడు ఎగ్గొట్టి వ్యవస్థను నాశనం చేశారన్నారు. గత ముఖ్యమంత్రి జగన్ 17 మెడికల్ కళాశాలలు తెస్తే వాటిని కూటమి సర్కారు ప్రయివేటుపరం చేస్తుందన్నారు.

సిజెఐపై దాడికి నిరసన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌టిడి ఎస్.కె మస్తానీకు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు నేకూరి ప్రసాద్, ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సిజెఐపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న వారిని కూడా శిక్షించేలా స్వతంత్ర దర్యాప్తు చేపట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థ గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతపూడి సత్యనారాయణ, ముప్పిడి డేవిడ్, గంధం నాగేశ్వరరావు, చిన్న, గోరంట్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం సిజెఐ గవాయిపై దాడిని ఖండిస్తూ స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ దాడిని ఖండిస్తూ ఈనెల 28న చలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంగలపూడి నాగబాబు, మసిరపు నాగేశ్వరరావు, పలివెల భాస్కరరావు, జొన్నాడ విజయ్ కుమార్, తుమ్మలపల్లి కృపారావు, కొల్లి విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

గోకవరం : సిజెఐపై దాడిని ఖండిస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామ కృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమూర్తిపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు.

మంత్రి దుర్గేష్‌ను కలిసిన నూతన కమిషనర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా శుక్రవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. నగరాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన ఈ సందర్భంగా కమిషనర్‌కు సూచించారు.

నూతన కౌలు చట్టాన్ని వెంటనే తీసుకురావాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

నూతన కౌలు చట్టం వెంటనే తీసుకురావాలని, అన్నదాత సుఖీభవలో భాగంగా రూ.20 వేలు కౌలు రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని కోరుతూ ఎపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన సిసిఆర్‌సి చట్టాన్ని రద్దు చేసి భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డు ఇస్తానని చెప్పిన కూటమి ప్రభుత్వం 18 నెలలు అయినా నేటికీ నూతన కౌలు చట్టం తీసుకురాలేదన్నారు. జిల్లాలో 1,50,000 మంది కౌలు రైతులు ఉన్నప్పటికీ 54,000 మందికి మాత్రమే కౌలు కార్డులు ఇచ్చి అందులో 20 శాతం మంది కూడా ప్రభుత్వ రాయితీలు రావడం లేదన్నారు. కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడంతో పండించిన పంట సైతం అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు 2024 ఈ ప్రభుత్వం ఎగ్గొట్టిందని 2025 కూడా ఇంకా రెండు నెలల మాత్రమే గడువు ఉందని ఇప్పుడైనా ఈ డబ్బులు పడతాయో లేదో ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిజమైన సాగుదారులకు అన్నదాత సుఖీభవ వేయకుండా సొంత రైతులకు మాత్రమే వేసిందని సాగు చేసే కౌలు రైతులకు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. నూతన కౌలు చట్టం ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సూరిబాబు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు కన్నీడి లక్ష్మణరావు, గుబ్బల పండు ,పలివెల సింహాచలం, సంగాడి నూకరాజు, పంతాడి ఆదినారాయణ, పితాని సత్యనారాయణ, మేడిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న వల్లు రాంబాబు తదితరులు

ఆ వాయిస్ నాది కాదు : మజ్జి రాంబాబు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

మద్యం వ్యాపారులతో మాట్లాడినట్లుగా వైరల్ అవుతున్న వాయిస్ తనది కాదని, అది ఫేక్ అని టిడిపి నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు అన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. పాతసోమాలమ్మ పుంత రోడ్డులోని శ్రీకన్య ఇన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు దర్యాప్తు చేస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. మద్యం వ్యాపారులతో తాను మీటింగ్ పెట్టినట్లు నిరూపించాలని సవాల్ చేశారు. తనకు లిక్కర్ షాపులు లేవని, మద్యం వ్యాపారులతో మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డుకోడానికే మాజీ ఎంపీ భరత్ ఫేక్ వీడియోలు, వాయిస్‌లు చూపిస్తున్నారన్నారు. గతంలో కూడా ఎంఎల్ గోరంట్ల బుచ్చయ్యచౌదరిని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు తిట్టినట్లు ఒక ఫేక్ ఆడియోను భరత్ సృష్టించారని, ఆయనకు ఇలాంటివి అలవాటేనని విమర్శించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు దాస్యం ప్రసాద్, ఈతలపాటి రవి, బొర్రా చిన్ని, సలాది ఆనంద్ పాల్గొన్నారు.

రాంబాబుపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎంపీ భరత్‌రామ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అక్రమ లిక్కర్ వ్యాపారంలో రాజమండ్రి టిడిపి నేతల తీరును వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఎండగట్టారు. వారిపై చర్యలకు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయంలో అడిషనల్ ఎస్‌పి ఎన్‌బిఎం.మురళీకృష్ణకు టిడిపి నేతల తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాజమండ్రిలో టిడిపి నేతల అండతో మద్యం అక్రమ వ్యాపారం జరుగుతుందన్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు ఈ వ్యవహారంలో టిడిపి ఎంఎల్‌ఎను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మద్యం వ్యాపారులతో ఫోన్లో మాట్లాడిన టిడిపి నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్ని కేసులు ఇవ్వాలో కూడా టిడిపి నేతల ఆధ్వర్యంలో సిండికేట్ నిర్ణయం చేస్తోందన్నారు. ఎక్సైజ్ అధికారులు ప్రేమేయంపైనా విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

నిబంధనల మేరకే వ్యాపారం : వైన్ షాపుల యజమానులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే మద్యం వ్యాపారం చేస్తున్నామని, తమకు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదని రాజమండ్రి వైన్ షాపుల యజమానుల సంఘం తెలిపింది. శ్రీ కన్య హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాలసుబ్రహ్మణ్యం మాటాడారు. రెండ్రోజులుగా మద్యం దుకాణాల్లో గోవా నుంచి తెచ్చిన నకిలీ మద్యం అమ్ముతున్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను కేవలం మద్యం వ్యాపారులుగా మాత్రమే చూడాలని సిండికేట్ అయ్యామన్నారు. నకిలీ మద్యం అమ్మకాలు సరికాదన్నారు. పర్మిట్ రూమ్‌కు ఎక్సైజ్ శాఖకు అవసరమైన సొమ్ము చెల్లించిన తరువాతనే అనుమతులు వచ్చాయన్నారు. వ్యాపారులకు రాజకీయాలతో ముడిపెట్ట వద్దని కోరారు. సమావేశంలో అధ్యక్షుడు దేవరపల్లి కృష్ణ, నాయకులు సానబోయిన సత్యనారాయణ, మేకా రమేష్, ఆకుల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరానికి జాతీయ స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ(ఎంసిఆర్)కు మరోసారి జాతీయస్థాయి గుర్తింపు లభించింది. నీటి సంరక్షణ చర్యలకుగానూ దేశంలో నాలుగవ స్థానం కైవసం చేసుకుంది. 2024-25కి గానూ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జల సంచాయ్ జన్ భాగీదారీ (జేఎస్ జేబి) 1.0 ర్యాంకింగ్స్ ప్రకారం, దేశవ్యాప్తంగా చేపట్టిన నీటి సంరక్షణ పనుల్లో రాజమహేంద్రవరం నగరం ఈ ఘనతను అందుకుంది. ఈ జాబితాలో రాయ్ పూర్ మునిసిపల్ కార్పొరేషన్ (ఛత్తీస్ గఢ్) మొదటి స్థానం, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (తెలంగాణ) రెండవ స్థానం, గోరఖ్ పూర్(ఉత్తరప్రదేశ్) మూడవ స్థానంలో నిలిచాయి. నవంబర్ 18న కమిషనర్ ఈ అవార్డును అందుకోనున్నారు. అలాగే ఈ పురస్కారం ద్వారా రూ.2 కోట్ల నగదు కూడా కార్పొరేషన్‌కు అందనుంది. జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

ప్రజాశక్తి- కొవ్వూరు

పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులకు, మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని కోరుతూ కొవ్వూరు ఆర్‌డిఒ రాణిసుస్మితకు శుక్రవారం జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. సాక్షి సంస్థలో పనిచేస్తున్న వారిపై వేధింపులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. పత్రిక స్వేచ్ఛను హరింప చేసే విధంగా పోలీస్ చర్యలు ఉంటున్నాయన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొవ్వూరు ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల స్వామి నాయుడు, గౌరవాధ్యక్షుడు జివివి.సత్యనారాయణ, కార్యదర్శి తోట అవినాష్, అప్పన రాజా తదితరులు పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద విలేకర్లు ఆందోళన నిర్వహించారు. డిటి మురళీకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎం.వీర వెంకటరమణ, సూర్యనారాయణ మూర్తి, సిహెచ్.సతీష్, ఎం.రవి, ఎం.చక్రధర్ రావు, ఎ.గంగ, కె.సతీష్, జి.కిరణ్, జయ రాంబాబు, గోవిందు, శ్రీను పాల్గొన్నారు.

ఏలేశ్వరం ఏలేశ్వరం తహశీల్దారు కార్యాలయం వద్ద పాత్రికేయులు, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల పత్రికా కార్యాలయాలపై విలేకరులపై దాడులు పెరిగిపోయాయన్నారు. అనంతరం తహశీల్దారు కుశరాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎండి.అధికార్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు విలేకర్లు పాల్గొన్నారు.

గోపాలపురం : పత్రికా స్వేచ్ఛను రక్షించి జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీనియర్ పాత్రికేయులు కాసాని వెంకటేశ్వరరావు, జంగా వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ హరీష్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు పాల్గొన్నారు.





ఆదర్శ నియోజకవర్గమే లక్ష్యం

ప్రజాశక్తితో జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలపడమే తన లక్ష్యమని అంటున్నరు జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ. ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నానని చెబుతున్నారు ఆయన. గతంలో చేసిన అభివృద్ధితో పాటు 15 నెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజాశక్తితో తన మనోగతాన్ని పంచుకున్నారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థను గాడిన పెడుతున్నాం...

గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ఉంటూ వ్యవస్థలన్నీ బలంగా ఉండేవి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైన ప్రత్యేక దృష్టి సారించేవారని గుర్తు చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసింది. ప్రస్తుతం దాన్ని చక్కదిద్దే పనిలో పడ్డాం.

ఉపాధి నిధులతో అభివృద్ధి పనులు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులతో జనాభా ప్రాతిపదికన సిమెంట్ రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు కేటాయించి పంచాయతీ వ్యవస్థను గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. తడి, పొడి చెత్త సేకరణ ద్వారా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం.

రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

నియోజకవర్గంలో రూ.100 కోట్ల పైబడి నిధులతో వివిధ పనులను చేపట్టి అభివృద్ధికి బాటలు వేశాను. గత ప్రభుత్వం వీటన్నింటినీ పూర్తిగా నిర్వీర్యం చేసింది. ప్రధానంగా రహదారులను మెరుగు పర్చడంపై దృష్టి సారించాం. దానిలో ప్రధానంగా పెద్దాపురం-గోకవరం రోడ్డు, జగ్గంపేట మండలంలో రాజపూడి-ఉప్పలపాడు రోడ్డు, జె.కొత్తూరు, భలబద్రపురం, గుర్రంపాలెం రోడ్డు, రామవరం-మర్రిపాక రోడ్డులను నిర్మించాం.

రూ.200 కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులు

నియోజకవర్గంలో మూడు ఇరిగేషన్ ప్రాజెక్టులకు సుమారు రూ.200 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గత ప్రభుత్వం పట్టించుకోని తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పైపులైన్ల మార్పు, మరమ్మతులకు రూ.52 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే ఈ పనులు మొదలవుతాయి. మల్లవరం ఎత్తిపోతల పథకానికి గత టిడిపి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి పనులు మొదలు పెడితే తరువాత వచ్చిన వైసిపి పట్టించుకోకపోవడంతో ఆ ప్రాజెక్ట్ అలానే ఉండిపోయింది. ఇప్పుడు ఈ పథకం నిర్మాణ పనులకు రూ.139 కోట్లు నిధులు మంజూరయ్యాయి. జగ్గంపేట మండలంలో శివారు గ్రామాలకు నీరందించేందుకు రూ.3.49 కోట్లతో నిర్మించే నీటి పారుదల పథకానికి ఇటీవలే శంకుస్థాపన చేశాం.

పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు కృషి

నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. జగ్గంపేట మండలం మల్లిశాల శివారు ప్రాంతంలో ఉన్న 500 ఎకరాల ప్రభుత్వ భూమిలో పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేస్తాం.

ఒకే చోట కేజి నుంచి పీజీ విద్య

ఒకే చోట కేజి నుంచి పీజీ వరకు విద్యను అందించే విధంగా కృషి చేస్తున్నాను. భూపతిపాలెం వద్ద స్కూల్ ప్రాంగణంలో పీజీ వరకు విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో విద్యా శాఖ మంత్రిని కలిసి అక్కడ ఉన్న పరిస్థితులను వివరించాను. దీన్ని త్వరలోనే సాధిస్తాను.

కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి

నియోజకవర్గంలోని ప్రతి సామాన్యునికి కార్పొరేట్ వైద్యం అందించాలనే కృత నిశ్చయంతో ఉన్నాను. నియోజకవర్గ ప్రజలందరికీ సకల వసతితో, అన్ని రకాల రోగాలకు వైద్యం అందించేలా ఆసుపత్రిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాను. ఈ కలను సాకారం చేస్తాను. రానున్న కాలంలో నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.

మంచి తనానికి మారుపేరు నెహ్రూ

మంచితనానికి మారు పేరుగా ఎవరికి కష్టం వచ్చిన అందుకునే వ్యక్తిగా ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రు నిలుస్తారు. ప్రజా సమస్యలను తెలుసు కుంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నారు. 2014-19 మధ్య కాలంలో ఎంఎల్‌ఎగా నెహ్రూ చేసిన అభివృద్ధి పనులే నేటికీ నియోజకవర్గంలో నిదర్శనంగా ఉన్నాయి. ప్రతీ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పేదలకు నిధులు మంజూరు చేయిస్తూ ఆదుకుంటున్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తాం. నియోజకవర్గానికి ఉండాల్సిన నాయకుడు జ్యోతుల నెహ్రు.

-నలమాటి ఆనంద్, టిడిపి నాయకులు, జగ్గంపేట

నిజమైన నాయకుడు నెహ్రూ

ప్రజా సమస్యల పరిష్కారినికి, నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న నిజమైన నాయకుడు ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ. సిఎం చంద్రబాబు విజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా నెహ్రూ పని చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులను అప్రమత్తం చేస్తూ సుపరిపాలనకు బాటలు వేస్తున్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ఎప్పటికప్పుడు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు కషి చేస్తున్నారు. ఎప్పటికీ గుర్తు ఉండి పోయేలా శాశ్వత పనులు చేస్తున్నారు.

- బద్ది సురేష్, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు, జె.కొత్తూరు

జ్యోతుల నెహ్రూ ప్రజా నాయకుడు

ప్రతి వ్యక్తినీ ఆప్యాయంగా పలుకరించే ప్రజానాయకుడు ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ. పనిచేసే వారిని గుర్తించడంలో ఎంఎల్‌ఎ నెహ్రూకు సాటి ఎవరూ లేరు. గతంలో ఎంఎల్‌ఎగా పని చేసి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. మెట్ట ప్రాంత రైతు బిడ్డగా దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పుడు తిరిగి ఎన్నికై మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో పార్టీ నాయకులను కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గడిచిన 15 నెలల కాలంలో రూ.200 కోట్ల విలువైన ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకొచ్చారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల మనిషిగా సమస్యలను తెలుసుకుంటూ వాటిని అక్కడిక్కడే పరిష్కరిస్తున్నారు. ఏ సమస్యనైనా పరిష్కరించే నాయకుడు నెహ్రూ.

- మండపాక అప్పన్నదొర, జిల్లా అధ్యక్షులు, టిడిపి దివ్యాంగుల విభాగం, జగ్గంపేట

44 ఏళ్ల రాజకీయ ప్రస్థానం

ప్రజాశక్తి - జగ్గంపేట



జ్యోతుల నెహ్రూ అసలు పేరు జ్యోతుల వెంకట అప్పారావు. 44 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో మూడు రాజకీయ పార్టీల్లో పని చేశారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నారు. మూడు పార్టీల్లోనూ కీలక పదవులను అధిరోహించారు. తాను ఏ పార్టీలో ఉన్నప్పటికీ, పార్టీ ఏ పని అప్పగించినా తు.చ తప్పకుండా పాటించడం ఆయన నైజం.

జ్యోతుల నెహ్రు 1951 అక్టోబర్ 18న జ్యోతుల నాగేశ్వరరావు, సుబ్బయమ్మ దంపతులకు జన్మించారు. ఎస్ఎస్ఎల్‌సి వరకు చదివిన ఆయన రాజకీయాల వైపు మళ్లారు. అనంతరం దూర విద్య ద్వారా ఎంఎ పాలిటిక్స్ చేశారు. తొలుత 1979లో మామిడాడ సొసైటీకి పోటీ చేశారు. అనంతరం 1981లో పెద్దాపురం సమితికి పోటీ చేశారు. అక్కడ నుంచి ఆయన రాజకీయం కొత్తపుంతలు తొక్కింది. మేనమామ తోట సుబ్బారావు వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకుని 1991 ఉప ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా తొలి ప్రయత్నం చేశారు. అయితే తోట వెంకటాచలపై చేతిలో ఓటమి చవిచూశారు. 1994, 1999 ఎన్నికల్లో టిడిపి తరుపున పోటీ చేసి గెలుపొందారు. 2004లో తోట నరసింహంపై టిడిపి తరుపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2007లో నూతనంగా ఏర్పాటైన ప్రజా రాజ్యం పార్టీలో చేరారు. 2009 అదే పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2012లో వైసిపిలో చేరారు. అదే పార్టీ తరుపున 2014లో పోటీ చేసి మూడో సారి గెలుపొందారు. 2016లో ఎంఎల్‌ఎ హోదాలో ఉండగానే టిడిపిలో చేరారు. 2019లో టిడిపి తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 2024లో అదే పార్టీ నుంచి పోటీ చేసి నాలుగో సారి గెలుపొందారు. ప్రస్తుతం ఆయన అధికార టిడిపిలో కొనసాగుతున్నారు.



సమస్యలపై వినతులు...



గండేపల్లిలో అభివృద్ధికి బాటలు

ప్రజాశక్తి - గండేపల్లి

ఏడాదిన్నరలో జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ గండేపల్లి మండలంలో అభివృద్ధికి బాటలు వేశారు. మండలంలో ఎప్పటి నుంచో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తాళ్లూరు లిఫ్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారు. పైపులైన్లు, ఇతర మరమ్మతు పనులకు రూ.52 కోట్ల నిధులను రాబట్టారు. సుమారు రూ.10 కోట్లతో బిటి, సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. మరో రూ.4కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. సింగరాయపాలెంలో మ్యాజిక్ డ్రెయినేజీలను ఏర్పాటు చేయించారు. ఈ సంరద్భంగా టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో పలు సమస్యలను పరిష్కరించడంతో పాటూ, అభివృద్ధికి ఎంఎల్‌ఎ బాటలు వేస్తున్నారన్నారు. గండేపల్లి మండలం సింగరాయపాలెంలో రూ.3.70 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నారన్నారు. ఇది పూర్తయితే రైతులకు విద్యుత్ సరఫరా సక్రమంగా అందుతుందన్నారు.

ప్రజా క్షేత్రంలో ఎంఎల్‌ఎ నెహ్రూ

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనులు
అన్నదాతలకు అండగా నిత్య ప్రయత్నం

ప్రజాశక్తి - జగ్గంపేట

నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండే నాయకుల్లో జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ముందు వరుసలో ఉంటారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు సాధించుకునే నాయకుడు ఆయన. ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఎగా గెలుపొందారు. ప్రస్తుతం ఆయన నాలుగోసారి అధికార పార్టీ తరపున ఎంఎల్‌ఎగా కొనసాగుతున్నారు.

రైతు కుటుంబం నుంచి వచ్చిన జ్యోతుల నెహ్రూ ఎప్పుడూ అన్నదాతలకు అండగా ఉండాలనే ప్రయత్నం చేస్తుంటారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు తెచ్చి ఆ నీటిని రైతులకు అందించాలని నిత్యం తపన పడుతుంటారు. చాగల్నాడు ఎత్తిపోతల పథకాన్ని తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర వహించారు. దీని ఫలితంగా రంగపేట మండలంలో పొలాలకు పుష్కలంగా సాగునీరు అందుతుంది. నియోజకవర్గాల పునర్విభజనలో రంగంపేట మండలం అనపర్తిలోకి వెళ్లగా గోకవరం మండలం జగ్గంపేటలోకి వచ్చింది. 2004లో పుష్కర ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చి మెట్ట ప్రాంత పొలాలు సస్యశ్యామలం చేశారు. పుష్కర ఎత్తిపోతల పథకంలో భాగంగా గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద లిఫ్ట్‌ను ఏర్పాటు చేవారు. మెట్ట గ్రామాలకు సాగునీరు అందించే విధంగా పంపు హౌస్‌కు అప్పటి సిఎం చంద్రబాబుతో శంకుస్థాపన చేయించారు. అలా నెలకొల్పిన పంపుహౌస్ ద్వారా జగ్గంపేట, గండేపల్లి మండలాల్లోని 37 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అలాగే గోదావరిని ఏలేరును అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా పురుషోత్తమపట్నం వద్ద పంపుహౌస్ నెలకొల్పి పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని జగ్గంపేట మండలం రామవరం వద్దకు లిఫ్ట్ చేస్తున్నారు. అలా వచ్చిన నీటిని రామవరం వద్ద మరో లిఫ్ట్ ఏర్పాటు చేసి ఏలేరు రిజర్వాయర్‌కు పంపుతున్నారు. దీంతో ఏలేరు ఎప్పుడూ నిండుకుండలా దర్శనమిస్తుంది. ఈ నీరు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సైతం సరఫరా అవుతుంది.

తనయునితో మంతనాలు...



గోకవరం మండలంలో సాగునీరందని ప్రాంతాలు చాలా ఉన్నాయి. ఆ ప్రాంతాలకు నీరు అందించాలనే సంకల్పంతో జ్యోతుల నెహ్రూ మల్లవరం వద్ద ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చారు. ఆ పథకం పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఇది పూర్తయితే గోకవరం, దేవీపట్నం మండలంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు అందుతుంది.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ....

జగ్గంపేటలో శివారు గ్రామాలరే పక్క నుండి ఏలేరు వెళ్తున్న ఆయా గ్రామాలకు సాగునీరు అందక మెట్ట భూములుగా దర్శనమిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఆ రైతులకు ఎలాగైనా సాగునీరు అందించాలని నెహ్రు సంకల్పించారు. అధికారులతో చర్చించారు. రామవరం పంపూహౌస్ వద్ద నుండి లిఫ్ట్ అవుతున్న నీటిని ఎలాగైనా ఉపయోగించుకోవాలి నెహ్రు అనుకున్నారు. ఆ పైపులైన్ నీటిని తక్కువ నిధులతో వినియోగించుకునే విధంగా అధికారులతో చర్చించారు. మామిడాడ శివారు ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం సమీపంలో ఉన్న ఎయిర్ ట్యాంక్ నుండి నీరును తీసుకోవచ్చు ఆలోచన చేశారు. వారి ఆలోచనకు అనుగుణంగా ఆ ప్రపోజల్ ను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి 3. 49 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో పైపులైన్లు వేసి నీటిని చెరువుల్లోకి విడుదల చేస్తారు. దాంతో శివారు గ్రామాలైన నరేంద్రపట్నం, మామిడాడ, ఇర్రిపాక, మర్రిపాక, గుర్రంపాలెం గ్రామాలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు కు ఇటీవలే శంకుస్థాపన చేశారు. ఇలా నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు జ్యోతుల నెహ్రు సాగునీరు అందించారని చెప్పాలి.